క్లుప్తంగా

11న తైబజార్ వేలం

సిరిసిల్లటౌన్: పట్టణంలో పశువుల అంగడి, కూరగాయల మార్కెట్లకు 2025–26కు గాను ఈనెల 11న వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య తెలిపారు. వేలంలో పాల్గొనే వారు కూరగాయల మార్కెట్‌కు రూ.3లక్షలు డీడీ, రూ. 2.50 లక్షలు సాల్వెన్సీని, పశువుల అంగడికి రూ. 2లక్షలు డీడీ, రూ. 5లక్షలు సాల్వెన్సీని, జతపరిచి వేలంలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



బోయినపల్లి: మండలంలోని మాన్వాడ గ్రామంలో శ్రీ పద్మావతి సమేత లక్ష్మి వేంకటేశ్వర స్వామివారి కల్యాణం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు స్వామివారు, అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించారు. పూజారులు రమేశ్ పంతులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న డా.కిరణ్‌కుమార్

వేములవాడరూరల్: పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థుల కోసం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ డా.కిరణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెషనల్ కోర్సులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, టాక్సేషన్ వంటి విభాగాల్లో ఉన్న అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, ఉమాదేవి, సంగీత, సంధ్యారాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మొర్రాయిపల్లెలో ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఏఏపీసీ చైర్‌పర్సన్ వసంత, టీచర్లు శ్యాం, పద్మ వెంకటేశ్, నిరోషా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యాత్రలు హాస్యాస్పదం



బోయినపల్లి: రాజ్యాంగాన్ని తొంబైసార్లు సవరించిన కాంగ్రెస్ పార్టీ జైభీమ్, జై సంవిధాన్, అంటూ యాత్రలు చేయడం హాస్యాస్పదమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ ఆధ్యక్షతన మండల బీజేపీ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నర్సింహాచారి, నాయకులు బొంగాని అశోక్, గంగిపెల్లి స్వామికుమార్, రాజూరి కిరణ్, సుంకపాక ప్రభు, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, గంగాధర్‌చారి, మినుకుల శ్రీనివాస్, రాజు, బ్రహ్మప్రసాద్, రజనీకాంత్, శరత్, సాయి, రంజిత్, నాగరాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సెస్ ఏఈపై చైర్మన్‌కు ఫిర్యాదు

వేములవాడరూరల్ : వేములవాడ మండలంలోని నాగాయపల్లి గ్రామానికి చెందిన బండి కొండయ్య సెస్ ఏఈపై చైర్మన్ చిక్కాల రామారావుకు ఫిర్యాదు చేశాడు. ఇంటిపై విద్యుత్ వైర్లు తొలగించాలని వేములవాడ రూరల్ ఏఈకి పలుసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఏగిన వేణు కుటుంబ సభ్యులు స్మార్ట్ టీవీ, సౌండ్ బాక్స్‌ను అందజేశారు. మండల విద్యాధికారి బన్నాజీ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

శాశ్వత భవనాలు లేక తిప్పలు

- మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఇబ్బంది
- ఆరుబయట, అద్దె ఇళ్లలో కార్యకలాపాలు
- శాశ్వత భవనాల కోసం ఎదురుచూపులు



ఇంటిబయట సమావేశం నిర్వహిస్తున్న మహిళా సంఘం సభ్యులు (ఫైల్)

గంభీరావుపేట: మహిళా స్వయం సహాయక సంఘాలకు శాశ్వత భవనాలు లేక కార్యకలాపాల నిర్వహణకు ఇబ్బంది పడుతున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సంఘాల నిర్వహణ కొనసాగుతోంది. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు నుంచి ఇప్పటివరకు కొన్ని సంఘాలకు సొంత భవనాలు లేవు. దీంతో ప్రతీనెల గ్రామాల్లోని సంఘం సభ్యుల ఇళ్లలో, ఆరు బయట, అద్దె ఇళ్లలో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

అద్దె భవనాల్లో సమావేశాలు

గంభీరావుపేట మండలవ్యాప్తంగా 21 గ్రామపంచాయతీల పరిధిలో 44 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. వాటిలో 1,135 స్వశక్తి సంఘాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 12వేల మంది సభ్యులు ఉన్నారు. 44 గ్రామైక్య సంఘాల్లో.. 18 సంఘాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగతా 18 సంఘాల సభ్యులు అద్దె భవనాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకుంటూనే పొదుపులో ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామస్థాయిలో భవనాల్లేక మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధానంగా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల మంజూరు, వసూళ్లు, సభ్యుల్లో చైతన్యం నింపే గ్రామ సంఘాలకు సరైన వేదికలు అందుబాటులో లేవు. ఫలితంగా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు.

భవనాలు నిర్మించాలి



గ్రామైక్య సంఘానికి భవనాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. సంఘం సభ్యులకు శిక్షణ ఇచ్చే సమయంలో, మహిళా ప్రతినిధులు వచ్చినప్పుడు సమావేశాలు నిర్వహించుకునేందుకు సౌకర్యాలు కల్పించడం లేదు. ప్రభుత్వం స్పందించి భవనాలు ఏర్పాటు చేయాలి. – సౌజన్య, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు, మల్లుపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



మండలంలో 44 గ్రామైక్య సంఘాలుండగా వాటిలో 26 సంఘాలకు సొంత భవనాలు లేవు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే భవనాలు నిర్మిస్తాం. – సుదర్శన్, ఐకేపీ ఏపీఎం, గంభీరావుపేట

రజతోత్సవ సభకు తరలిరావాలి



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్: బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు కోరారు. మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో వరంగల్ సభపోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్‌రావు మాట్లాడుతూ... ఈనెల 27న వరంగల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ సభ పెద్ద ఎత్తున అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, సర్వర్‌పాషా, నల్ల నర్సయ్య, స్వామి, మనోహర్, అన్వర్, జహంగీర్, కోడె శ్రీను, దిలీప్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్

తంగళ్లపల్లి: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సధాకర్, మాజీ సర్పంచులు సురభి సరతి నవీన్ రావు, రాజలింగం గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీరామ్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● పీఆర్సీ అమలుచేయాలి

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పీఆర్సీని వెంటనే అమలుచేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదిమూలం వెంకట్ అన్నారు. మంగళవారం పర్కాల రవీందర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. రెండున్నరేళ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. రెండేళ్లుగా సెలవు జీతాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, పెన్షన్, టీఎస్‌జీఎల్ఐ బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుంచి రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, చెల్లించకపోవడంతో పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవో 317ను సవరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఉపాధ్యక్షుడు జి మహేందర్ రావు, కోశాధికారి, జిల్లా కన్వీనర్ అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు పాముల స్వామి, అడేపు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


● కాంగ్రెస్ జెండా గద్దె ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. జెండా గద్దెను ధ్వంసం చేసి ఇనుపపైప్‌ను ఎత్తుకెళ్లారు. సోమవారం విప్ ఆది శ్రీనివాస్ వట్టిమల్ల, అజ్మీరాతండాలో పర్యటించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

● 'ఏక్ భారత్– శ్రేష్ భారత్'

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూరు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్టభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు హర్యానా తెలంగాణ భాషకు సంబంధించిన పదాలను, వేషధారణ, వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు రాజు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

● చికిత్స పొందుతూ మృతి



వేములవాడఅర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద భిక్షాటన చేస్తున్న వృద్ధురాలు గతనెల 27న అనారోగ్యంతో పడి ఉండటంతో ఆమెను వేములవాడ పోలీసులు ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. గుర్తు తెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. సమాచారం తెలిస్తే వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

● చిన్నారులకు కంటి పరీక్షలు

కోనరావుపేట: మండలంలోని మర్తనపేట, కనగర్తి, కోనరావుపేటలో అంగన్‌వాడీ చిన్నారులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులందరికీ కంటి పరీక్షలు చేసి అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునీత, మధుర, శోభ, నర్మద, ఆయాలు పాల్గొన్నారు.

● నియామకపత్రం అందజేత

ఇల్లంతకుంట: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ముస్కానిపేటకు చెందిన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం భాస్కర్ రెడ్డికి అందించారు. పలువురు భాస్కర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. తన నియామకం పట్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ముస్తాబాద్: మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మోహినికుంటకు చెందిన పోచమ్మల అనిత నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత ముస్తాబాద్ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా అనితను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

● ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కోనరావుపేట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కోనరావుపేట బ్రాంచ్ మేనేజర్ సంజీవ్, బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వెంకటరమణ విద్యార్థులకు బ్యాంకింగ్, వివిధ రకాల ఖాతాలు, బ్యాంకులు అందించే రుణాలపై వివరించారు. ఆన్‌లైన్ మోసాలపై వివరించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే, సైబర్ క్రైం హెల్ప్‌లైన్‌కు నివేదించవచ్చని వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● అసత్యప్రచారం మానుకోవాలి

కోనరావుపేట: కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాన్ని చేస్తున్న కొండ దేవయ్య తీరు సరికాదని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రచారాన్ని మానుకొని మున్నూరుకాపుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పుల్కం మల్లేశం, సాసాల రాజారాం, మల్లారెడ్డి, ఉప్పుల గంగయ్య, బాదవేణి బాలరాజు, అవ్వరం సురేశ్, నారాయణ, మల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. జి.జయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కళాశాలలో బీఏ(హెచ్ఈపీ), బీజెడ్‌సీ, ఎంబీజెడ్సీ, బీకాం(జనరల్), బీకాం(సీఏ), ఎంపీసీ, ఎంపీసీఎస్ గ్రూపులు ఉన్నాయని, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, ఎస్ఎస్ఎస్ ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9110585202, 9985607074, 9550267058 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఐటీఐ అభ్యర్థులకు ట్రేడ్ పరీక్షలు

సిరిసిల్లకల్చరల్: ఐటీఐలో ఏవైనా రెండు ట్రేడ్‌లలో అనుభవం గల అభ్యర్థులకు సంబంధిత ట్రేడ్ పరీక్షలకు ప్రైవేట్‌గా హాజరయ్యే వెసులుబాటు ఉపాధి శిక్షణశాఖ కల్పిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో రెండేళ్ల కోర్సులో ఏదైనా ట్రేడ్‌కు సంబంధించిన అనుభవం ఉన్నవారికి ఆ ట్రేడ్‌లో సర్టిఫికెట్ పొందేందుకు ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 12లోపు వరంగల్ ములుగు ఎక్స్ రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని రీజనల్ డెప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 75693 23304 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రామాలయంలో కొండూరి పూజలు



పూజలు చేస్తున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీసీతారామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశా రు. కాగా, ఉత్సవాల్లో భాగంగా గజవాహనంపై స్వామి వారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

రేణుకా ఎల్లమ్మ నాటక ప్రదర్శన



ఇల్లంతకుంట: మండలంలోని రేపాకలో ఆదివారం రాత్రి రేణుకా భక్తమండలి కళాకారులు ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు ఆసక్తిగా నాటక ప్రదర్శనను వీక్షించారు. కళాకారులను గ్రామస్తులు అభినందించారు.

గుడుంబా పట్టివేత

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల–మరిమడ్ల రహదారిపై ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేస్తుండగా ఓ ద్విచక్రవాహనంలో 10 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. నాటుసారాను ద్విచక్రవాహనాన్ని స్వాధీనంచేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సిరిసిల్ల: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పట్టణ శివారులోని రెండోబైపాస్ రోడ్డుపై మంగళవారం కారు, బైక్ ఢీనడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన యువకులతో మాట్లాడారు. అంబులెన్స్‌లో ఇద్దరిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆస్పత్రి వర్గాలకు సూచించారు. ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా అవి పనిచేయడం లేదని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కేటీఆర్ నిర్లక్ష్యంతోనే పరిశ్రమకు గడ్డు రోజులు

- బీజేపీ చేనేత సెల్ కన్వీనర్ సుంచు ప్రకాశ్



మాట్లాడుతున్న సుంచు ప్రకాశ్

సిరిసిల్లటౌన్: పదేళ్లపాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ వహించిన నిర్లక్ష్యంతోనే పరిశ్రమకు గడ్డిరోజులు దాపురించాయని బీజేపీ చేనేత సెల్ కన్వీనర్ సుంచు ప్రకాశ్ విమర్శించారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో సీఐటీయూ కార్మికసంఘం నిరసనలో భాగంగా దీక్షా శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకులు దగ్గరుండి నడిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం సహాయ మంత్రి బండి సంజయ్‌పై సీఐటీయూ నేతలు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్న జిల్లాలో ఒక్క మీటర్ గుడ్డ తయారు కాలేదన్నారు. మహిళా స్వశక్తి సంఘాల చీరలకు సంబంధించి యారన్ ఐదారు మంది యజమానులు తీసుకొచ్చి ఉత్పత్తి మొదలుకాగానే సమ్మె ప్రకటించడం చాలా బాధాకరమన్నారు. నాయకులు గౌడ వాసు, ఊరగొండ రాజు, తవుటు రాజలింగం, గజ్జెల్లి అశోక్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం



చందుర్తి : ఎన్గల్‌లో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీర్నపల్లి: మాట్లాడుతున్న తిరుపతి యాదవ్

చందుర్తి: రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు. మంగళవారం జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండలంలోని బండపల్లి, ఎన్గల్, జోగాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సంగీతం శ్రీనివాస్, పార్టీ మండల కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముష్కు ముకుందరెడ్డి, నాయకులు బండపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం బండపల్లి, ఎన్గల్, జోగాపూర్ గ్రామాలవరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముష్కు ముకుందరెడ్డి, ఏనుగు లచ్చిరెడ్డి, యండి ఆజీమ్, అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ర్యాలీ మద్దిమల్ల, బంజేరు గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డైరెక్టర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ పాటి దినకర్, సీనియర్ నాయకులు నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు దేవయ్య, నక్క శ్రీనివాస్ రవీందర్, లచ్చి రామ్ నాయక్, రాకేశ్‌గౌడ్, శివరామకృష్ణ, మల్లయ్య యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైబాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా నాయకుడు చిలుక రమేశ్ ఆధ్వర్యంలో జిల్లెల్ల గ్రామంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

కోనరావుపేట: పోషకాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గంగలక్ష్మి, కనుకమ్మ అన్నారు. మండలంలోని కోనరావుపేట, కనగర్తి, మర్తనపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 22వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిన్నారుల, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పసువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు నర్మద, మధుర, శోభ, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ పంతంగి రవికుమార్ దంపతులను మంగళవారం రాచర్ల బొప్పాపూర్‌లోని రాచర్ల జూనియర్ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, డైరెక్టర్లు ఏలూరి రాజయ్య, చేపూరి జయశ్రీ, చైర్మన్ అయిత వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

తంగళ్లపల్లి: గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న పనులతోనే తలమునకలవుతున్నామని కొత్తగా రేషన్ కార్డుల సర్వే చేయలేమంటూ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో పారిశుధ్యం, వేసవిలో నీటి సరఫరా, ఇంటిపన్నుల వసూళ్లు, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన వంటి వాటితో సమయం సరిపోవడం లేదని, కొత్తగా రేషన్ కార్డుల సర్వేచేపట్టడం సరికాదన్నారు.

హనుమాన్ శోభాయాత్ర



కోనరావుపేట: కనగర్తిలో హనుమాన్ దీక్షాపరులు మంగళవారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

నియామకం

బోయినపల్లి: నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) మండల అధ్యక్షుడిగా మండలంలోని మాన్వాడ కు చెందిన తాళ్లపల్లి రా జేశంను నియమిస్తున్నట్లు జిల్లా చైర్మన్ మి ట్టపల్లి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసరెడ్డికి రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

10 నుంచి ఉచిత పాలిసెట్ శిక్షణ

సిరిసిల్లటౌన్: పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షకు సిద్ధం చేసేందుకు ఈనెల 10 నుంచి 40 రోజులపాటు పోపా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో తరగతులు నిర్వహించనున్నట్లు పోపా ప్రతినిధులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోపా ఉపాధ్యక్షుడు మామిడాల భూపతి కోరారు.

ఉపాధి హామీ కూలీలకు షేడ్‌నెట్‌లు ఏర్పాటు



ఇల్లంతకుంట: ఎండలు తీవ్రం కావడంతో ఉపాధి హామీ కార్మికులకు షేడ్‌నెట్‌లు ఏర్పాటు చేసినట్లు ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ మంగళవారం తెలిపారు. కార్మికులకు నీటి సదుపాయం, మెడికల్ కిట్లు, ఓఆర్ ఎస్ పాకెట్లు, అందుబాటులో ఉండేటట్లు ఆయా గ్రామ కార్యదర్శులకు సూచించినట్లు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, రఫిక్, తిరుపతిగౌడ్, చందు, గోపాల్, తదితరులున్నారు.